GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 309 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శనివారం 17-2025 | పేజీలు : 3



## నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

**టీ మీడియా, మే 16, ముంబై :**

దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాలతో ముగిశాయి. ఇటీవలి కాలంలో నమోదైన లాభాల నేపథ్యంలో మదుపరులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో, వారాంతపు చివరి ట్రేడింగ్ సెషన్‌లో కీలక సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ రెండూ నష్టాలను చవిచూశాయి.వివరాల్లోకి వెళితే, బీఎస్ఈ సెన్సెక్స్ 200.15 పాయింట్లు (0.24 శాతం) క్షీణించి 82,330.59 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్ సమయంలో సెన్సెక్స్ ఒక దశలో 82,514.81 గరిష్ఠ స్థాయిని తాకి, మరో దశలో 82,146.95 కనిష్ఠ స్థాయికి పడిపోయింది. అదేవిధంగా, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ కూడా 42.30 పాయింట్లు (0.17 శాతం) నష్టపోయి 25,019.80 వద్ద ముగిసింది. గురువారం నాటి భారీ ర్యాలీ అనంతరం నిఫ్టీ కన్సాలిడేషన్ బాట పట్టినట్లు కనిపించింది.

# 'మూసీ' రుణానికి కేంద్రం కొర్రీలు



## ప్రపంచ బ్యాంకు రుణం మరింత ఆలస్యం

### మరిన్ని వివరాలు ఇవ్వాలని సూచన

**టిమీడియా, మే 16, హైదరాబాద్ బ్యూరో:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాలని భావిస్తున్న మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్టు పట్టాలు ఎక్కేందుకు మరికొన్నాళ్లు అలస్యమయ్యే అవకాశం ఉంది. ప్రపంచ బ్యాంకు నుంచి నిధుల కోసం పంపిన నివేదికపై కేంద్ర ఆర్థిక శాఖ మరో మూడు కొర్రీలు పెట్టింది. డీపీఆర్‌తో పాటు పర్యావరణ అనుమతి, ప్రైవేట్ పెట్టుబడుల అనుమతిపై మరిన్ని వివరాలు ఇవ్వాలని కేంద్ర ఆర్థిక శాఖ కోరింది.మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్టు కోసం ప్రపంచ బ్యాంకు నుంచి తీసుకొనే రుణంపై కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ కొర్రీల మీద కొర్రీలు వేస్తోంది. సుమారు ఆర్నెల్ల కిందటే రుణం పొందేందుకు కేంద్ర గృహ, పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖ సూత్రప్రాయంగా అంగీకారం తెలిపినా, విదేశీ రుణాలను అనుమతించే ఆర్థిక వ్యవహారాల శాఖ ఇటీవల కొత్త కొర్రీలు పెట్టినట్లు తెలిసింది. గతంలో ప్రపంచ బ్యాంకు రుణం కోసం సిఫార్సు చేయడానికి అంగీకరిస్తూనే సమగ్ర ప్రాజెక్టు నివేదిక అందజేయాలని, రుణ ఒప్పందం జరగడానికి ముందే డీపీఆర్‌లు సాంకేతికంగా అనుమతి పొందాలని పేర్కొంది. తాజాగా డీపీఆర్‌తో పాటు పర్యావరణ అనుమతి, ప్రైవేట్ పెట్టుబడుల సమీకరణ గురించి విదేశీ రుణం పొందడానికి అనుమతించే ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని విభాగం ప్రశ్నించినట్లు తెలిసింది. దీంతో ప్రపంచబ్యాంకు రుణం పొందడం మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

### రూ.4,100 కోట్ల రుణం ఇస్తే చాలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న మూసీ పునరుజ్జీవం కోసం ప్రపంచ బ్యాంకు నుంచి రూ.4,100 కోట్ల రుణం తీసుకోవాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ప్రాథమిక ప్రాజెక్టు నివేదికను ఆగస్టులో కేంద్రానికి అందించింది. ప్రపంచ బ్యాంకు నుంచి రాష్ట్ర ప్రభుత్వం రుణం తీసుకోవాలంటే కేంద్రంలోని సంబంధిత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని కమిటీ సిఫార్సు చేయాలి. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రపంచబ్యాంకు రుణం కోసం పంపిన ప్రాథమిక నివేదికలో మూసీ నదిని పునరుజ్జీవం చేసి ఆర్థికంగా, పర్యాటక వృద్ధికి తోడ్పడేలా చేయడం లక్ష్యమని పేర్కొంది.హైదరాబాద్ నగరం మధ్యలో నది ప్రవహిస్తోందని, పునరుజ్జీవం చేయడం ద్వారా జీవవైవిధ్యం పెరగడం సహా మౌలిక సదుపాయాల అభివృద్ధికి, సాంస్కృతిక వైభవాన్ని చాటి చె ప్పేందుకు తోడ్పడుతుందని వెల్లడించింది. ఈ ప్రాజెక్టు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించడంలో దోహదపడుతుందని, ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో పలు కార్యక్రమాలు చేపడతామని, 2030 డిసెంబరులోగా ఈ ప్రాజెక్టును పూర్తి చేయడం లక్ష్యమని తెలిపింది. ప్రపంచ బ్యాంకు రుణం కోసం ప్రతిపాదించిన పనులకు రూ.5863 కోట్లు ఖర్చవుతుందని, అందులో రూ.4100 కోట్లు రుణంగా ఇస్తే, మిగిలిన రూ.1763 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపింది. ఫీజిబిలిటీ అధ్యయనం జరిగిందని వివరించింది.

### 4 ప్రధానాంశాలు

ఆ ప్రాజెక్టు కింద నీటి యాజమాన్యానికి సంబంధించి 4 ప్రధానాంశాలు చేపట్టాల్సి ఉందని పేర్కొంది. మురుగునీటి శుద్ధీకరణ, వరద నీరు సవ్యంగా వెళ్లేలా చర్యలు, వర్షపు నీరు - మురుగు నీరు కలిసి వెళ్లకుండా చర్యలు, ల్యాండ్ స్కేప్ డెవలప్‌మెంట్ ఇందులో ఉన్నాయని వివరించింది. ఈ మేరకు అనుమతులు, పునరావాసానికి ప్రాథమిక నివేదికను కేంద్ర గృహ-పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని కమిటీ పరిశీలించి, ప్రపంచబ్యాంకు నుంచి రుణం తీసుకోవడానికి సూత్రప్రాయంగా అంగీకరిస్తూనే అదనంగా వివరాలు కోరింది. వాటిని మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం పంపింది.ఆ నివేదికను పరిశీలించిన ఆర్థిక మంత్రిత్వశాఖలోని విదేశీ రుణాల విభాగం మళ్లీ కొర్రీలు వేసి తిప్పి పంపినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

## రానున్న పారిశ్రామిక అభివృద్ధికి సరిపడా ప్రణాళికలు

- అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి

**టీ మీడియా,మే 16,హైద్రాబాద్ బ్యూరో:**

గతంలో ఎన్నడూ లేనంతగా రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో భవిష్యత్తు అంచనాలు, అవసరాలకు తగినట్లుగా విద్యుత్తు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్రానికి వెల్లువెత్తిన పెట్టుబడులు, రాబోయే రోజుల్లో తెలంగాణలో జరగబోయే పారిశ్రామిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ప్రణాళిక తయారు చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు.ముఖ్యమంత్రి జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క గారితో కలిసి ఇంధన శాఖ ఉన్నతాధికారులతో పరిస్థితిని సమీక్షించారు. పరిశ్రమలతో పాటు గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లు డేటా సెంటర్లు, మాస్ ట్రాన్స్‌పోర్టేషన్ (మెట్రో, ఎలక్ట్రికల్ వెహికిల్స్) దృష్టిలో ఉంచుకొని పునరుత్పాదక విద్యుత్‌పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు.రానున్న రోజుల్లో విద్యుత్ అవసరాలను ముందస్తుగా అంచనా వేసి రోడ్‌మ్యాప్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల వచ్చే మూడేండ్లలో విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని అధికారులను అప్రమత్తం చేశారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మూడేండ్ల విద్యుత్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు.గత ఏడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ఈ సంవత్సరం విద్యుత్ డిమాండ్ పెరిగింది. అయినప్పటికీ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించడంలో




రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ ఏడాది విద్యుత్ డిమాండ్ అత్యధికంగా 17,162 మెగావాట్లకు చేరుకుంది. ఈ డిమాండ్ 2025%-%26 లో 18,138 మెగావాట్లు, 2034.35 నాటికి 31,808 మెగావాట్లకు పెరుగుతుందని, ఆ మేరకు అవసరాలు, అంచనాలను అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి నివేదించారు. ప్రధానంగా క్లీన్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజ్‌పైన దృష్టి సారించాలని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. కొత్తగా అమల్లోకి తెచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీపైన దృష్టి సారించాలి. విద్యుత్ ఉత్పత్తిలో ప్రఖ్యాతిగాంచిన ప్రపంచ దిగ్గజ సంస్థలకు అవకాశం ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్, మెట్రో విస్తరణ, రైల్వే లైన్లు, ఇతర మాస్ ట్రాన్స్‌పోర్ట్‌ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు ఇతర కార్పొరేషన్ల విద్యుత్, కొత్తగా ఏర్పాటు చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలని చెప్పారు.జీసీసీ హబ్?గా హైదరాబాద్ దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోందని అన్నారు. భవిష్యత్తులో డేటా సెంటర్ల హబ్‌గా మారబోతుందని, హైదరాబాద్‌లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి గారు అన్నారు. అవుటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్‌లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్‌ఎండీఏ తో సమన్వయం చేసుకోవాలని సూచించారు.క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవాలి. విద్యుత్ లైన్ల ఆధునీకరణ పైన దృష్టి సారించాలి. ఫ్యూచర్ సిటీలో టవర్లు, పోల్స్, లైన్స్ ఏవీ బహిరంగంగా కనిపించకుండా పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా సెక్రెటేరియట్, నెక్లెస్ రోడ్, కేబీఆర్ పార్క్ వంటి ప్రాంతాల్లో ముందుగా ప్రయత్నించాలని చెప్పారు. 160 కిలోమీటర్ల అవుటర్ రింగ్ రోడ్ పొడవునా సోలార్ విద్యుత్ వినియోగించుకునే ప్రణాళిక ఉండాలని, జీహెచ్‌ఎంసీ పరిధిలోని ఫుట్‌పాత్‌లు, నాలాలపై సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు.

## 'గుజరాత్ సమాచార్'

### సహ వ్యవస్థాపకుడిని నిర్బంధించిన ఈడ

**టీ మీడీయా, మే 16, న్యూఢిల్లీ :**

గుజరాత్‌లోని అతిపెద్ద వార్తాపత్రిక 'గుజరాత్ సమాచార్' వ్యవస్థాపకుల్లో ఒకరైన బాహుబలిషాను ఈడి శుక్రవారం అదుపులోకి తీసుకుంది. శుక్రవారం ఉదయం అహ్మదాబాద్‌లోని వారి ప్రాంగణంలో ఈడి అధికారులు సోదాలు చేపట్టినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. గుజరాత్ సమాచార్‌ను నడిపే లోక్‌ప్రకాశన్ లిమిటెడ్ డైరెక్టర్లలో బాహుబలిషా ఒకరు. ఆయన సోదరుడు శ్రేయాన్స్ షా పత్రికకు మేనేజింగ్ ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామున బాహుబలిషాను ఈడి అదుపులోకి తీసుకుందని శ్రేయాన్స్‌షా



నిర్వహిస్తున్న గుజరాతీ వార్తా చానల్ జిఎస్‌టివిలో డిజిటల్ సేవల చీఫ్ తుషార్ దేవ్ పేర్కొన్నారు. ఈడి షాను మొదట వి.ఎస్.ఆస్పత్రికి తీసుకువెళ్లిందని, ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణించిన అనంతరం నగరంలోని జైడస్ ఆస్పత్రికి తరలించిందని అన్నారు. ఈ చర్యపై ఈడి స్పందించలేదు. ఆదాయపన్ను శాఖ అహ్మదాబాద్‌లోని జిఎస్‌టివి ప్రాంగణంలో సుమారు 36 గంటలపాటు సోదాలు నిర్వహించిందని గుజరాత్ సమాచార్ ఉద్యోగి ఒకరు తెలిపారు. గురువారం సాయంత్రం ఐటి అధికారులు వెళ్లిన వెంటనే ఈడి ప్రాంగణంలో సోదాలు చేపట్టిందని ఫేస్‌బుక్ పోస్ట్‌లో పేర్కొన్నారు.

ఈడిపై కాంగ్రెస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, గుజరాత్ ఎమ్మెల్యే జిగేష్ మేవానీ మండిపడ్డారు. గత 25 ఏళ్లుగా గుజరాత్ సమాచార్ నిరంతరం వార్తలను

మిగతా 3లో..

## హైదరాబాద్-వైజాగ్ 8 గంటల్లో దూసుకెళ్లవచ్చు

- ప్రారంభానికి సిద్ధమవుతోన్న గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే
- పచ్చని పొలాలు, ప్రకృతిని ఆస్వాదిస్తూ ప్రయాణం

**టిమీడియా, మే 16,విశాఖపట్నం:**




ఆంధ్ర-తెలంగాణలను కలుపుతూ కేంద్రం నిర్మిస్తోన్న గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే 365ప్రారంభానికి సిద్ధమవుతోంది. ఇప్పటికే నిర్మాణం పూర్తవ్వాల్సి ఉన్నా భూ సేకరణలో జాప్యం, అధిక వర్షాలతో నిర్మాణం పూర్తి కాలేదు. ఖమ్మం-దేవరపల్లి మధ్య 162 కిలోమీటర్ల మేర నిర్మిస్తోన్న ఈ రహదారి మిగతా వాటికంటే పూర్తి భిన్నమైనది. పచ్చని పొలాల మధ్యలోంచి, ప్రకృతిని ఆస్వాదిస్తూ ప్రయాణం సాగించవచ్చు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ - విశాఖ మధ్య విజయవాడ వెళ్లకుండానే రయ్ రయ్ మంటూ దూసుకెళ్లవచ్చు.హైదరాబాద్ నుంచి విశాఖ మధ్య 125 కిలోమీటర్ల దూరం తగ్గించడానికి మూడేళ్ల క్రితం ఖమ్మం నుంచి ప్రస్తుత తూర్పు గోదావరి జిల్లా పూర్వపు పశ్చిమ గోదావరి జిల్లా దేవరపల్లి వరకు

మిగతా 3లో..

## పాక్‌తో ఉద్రిక్తతల వేళ

### డిఫెన్స్ బడ్జెట్ మరో రూ.50,000 కోట్లు పెంపు

**టిమీడియా, మే 16,ఢిల్లీ :**

అపరేషన్ సిందూర్ అనంతరం భారత రక్షణ శాఖను మరింత బలోపేతం చేయడంపై కేంద్రం ఫోకస్ పెట్టింది. అందులో భాగంగా 2025-25 ఆర్థిక సంవత్సరంలో ప్రతిపాదించిన పద్దు కంటే డిఫెన్స్ బడ్జెట్?ను మరో రూ.50వేల కోట్లను పెంచే యోచనలో కేంద్రం ఉంది. ఇందుకోసం పార్లమెంట్? శీతాకాల సమావేశంలో రూ.50వేల కోట్లకు సంబంధించిన సప్లిమెంటరీ పద్దును కేంద్రం ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ బడ్జెట్లో సాంకేతిక పరిజ్ఞానం, మందుగుండు సామగ్రి కొనుగోలు, కొత్త ఆయుధాల ఖర్చులను దృష్టిలో ఉంచుకుని కేంద్రం ఈ మేరకు ఆలోచన చేసినట్లు సమాచారం.

**రికార్డు స్థాయిలో డిఫెన్స్ బడ్జెట్**

సాయుధ దళాల అవసరాలు, పరిశోధన అభివృద్ధి కోసం ఈ రూ.50వేల కోట్లను కేటాయించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సంవత్సరం, కేంద్ర బడ్జెట్‌లో రక్షణ కోసం రికార్డు స్థాయిలో రూ. 6.81 లక్షల కోట్లను ప్రతిపాదించారు. ఇది దేశవార్షిక బడ్జెట్‌లో 13.45శాతం. గత ఆర్థిక సంవత్సరం కంటే 9.53% ఎక్కువ. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, గత 10 సంవత్సరాలలో రక్షణ బడ్జెట్ దాదాపు మూడు రెట్లు పెరిగింది. అయితే 2014-15 బడ్జెట్లో రక్షణ రంగానికి రూ. 2.29 లక్షల కోట్లు కేటాయించారు. ఆపరేషన్ సిందూర్?లో భాగంగా తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను సరిహద్దు దాటకుండానే భారత్ ధ్వంసం చేసింది. దీంతో పాకిస్థాన్?పై భారత్ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఉద్రిక్తతల సమయంలో భారతదేశ వాయు సేన స్వదేశీ సాంకేతికతతో పాక్ ప్రయోగించిన దాదాపు అన్ని క్షిపణులను, డ్రోన్లను గాల్లోనే ధ్వంసం చేసింది.ఆపరేషన్ సిందూర్? విజయవంతమైన తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 12న కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఈ ఆపరేషన్ సమయంలో మేడ్ ఇన్ ఇండియా ఆయుధాలను ప్రపంచం గుర్తించింది. మన దేశంలో ఉత్పత్తి అవుతున్న ఆయుధాలపై విశ్వసనీయత పెరిగింది. 21వ శతాబ్దపు యుద్ధంలో మేడ్ ఇన్ ఇండియా రక్షణ పరికరాలకు టైమ్ వచ్చింది"అని ప్రధానమంత్రి మోదీ ఉద్ఘాటించారు. ఈ నేపథ్యంలో దేశీయ రక్షణ ఉత్పత్తులను పెంచడంతో పాటు మరిన్ని అభివృద్ధి చేసే అంశంపై కేంద్రం దృష్టి సారించింది. గత పదేళ్లలో రక్షణ ఎగుమతులు దాదాపు పది శాతం పెరిగాయి. ఉత్పత్తులు పెంచడం ద్వారా భవిష్యత్?లో ఎగుమతులను పెంచుకునే యోచనలో మోదీ సర్కార్ ఉన్నట్లు తెలుస్తోంది.



# చెత్త చెదారంతో పల్లె ప్రకృతి వనలు

- అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా
- పట్టించుకోని పంచాయతీ

**టీ మీడియా, మే 16, వనపర్తి బ్యూరో :**
పల్లె ప్రకృతి వనం అనేది తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన బృహత్ కార్యక్రమం. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి ఒక ప్రకృతి వనం ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో 19,472 గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలను గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.
పల్లెల్లో పచ్చదనం నింపి చెట్లను పెంచి వాటి పచ్చదనం నుంచి వచ్చే స్వచ్ఛమైన గాలితో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2021లో ప్రతి గ్రామ పంచాయతీ దాని హాబిటేషన్ లో పల్లె ప్రకృతి, బృహత్ పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసింది. ప్రతి గ్రామంలోని పల్లె ప్రకృతి వనం అక్కడ ఉన్న ప్రభుత్వ, అటవీ భూముల వెసులుబాటును బట్టి ఎకరం నుండి ఐదు ఎకరాల భూమిని సేకరించి చెట్లను పెంచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందు కోసం ఎన్ఆర్ఈజీఎస్, గ్రామ పంచాయతీ, హరితహారం పేరుతో నిధులు మంజూరు చేసి ప్రతి పల్లె ప్రకృతి వనాల్లో నీడనిచ్చే చెట్లతో పాటు పండ్ల మొక్కలు, ప్రకృతి అందాల నిచ్చే మొక్కలను తెచ్చి నాటారు. ఇక్కడ వరకు ప్రభుత్వ లక్ష్యం బాగానే ఉన్నా దాన్ని ఆచరణలో అధికారుల చిత్తశుద్ధి లోపించడంతో అనుకున్న లక్ష్యం నెరవేరునట్లు కనిపిస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా పచ్చగా ఉన్న పల్లె ప్రకృతి వనాలు నేడు ఎండిపోయి వెలవెల బోతున్నాయి. పంచాయతీ కార్యదర్శుల అలసత్వంతో వాటిని నిర్వహణను గాలికొదిలేయడంతో నాలుగు సంవత్సరాల పాటు ఏపుగా పెరిగిన పల్లె ప్రకృతి వనాలు నేడు ఎండిపోయి జీవచ్ఛంలా నేలకొరిగాయి. ప్రభుత్వాలు మారడమో, అధికారుల నిర్లక్ష్యమో, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమో, తెలియదు కాని మండలంలోని అన్ని పంచాయతీల్లో పల్లె ప్రకృతి వనాలు నేడు నిరాదరణకు గురై వెల వెల పోతున్నాయి.



### ఇంత ఖర్చుచేసిన ఎండగట్టారు

వనపర్తి జిల్లా శ్రీ రంగాపురం మండలం నాగరాల గ్రామంలో చెత్తాచెదారంతో ఎండిపోయిన చెట్లతో పల్లె ప్రకృతి వనం అంద వికారంగా దర్శనమిస్తుంది. పల్లె ప్రకృతి వనంలో కాలు పెట్టడానికి కూడా చోటు లేకుండా చెత్తతో పేరుకుపోయింది. పల్లె పకృతి వనాల కోసం కోట్లు, లక్షలు ఖర్చు చేసిన ప్రభుత్వం వాటి నిర్వహణలో శ్రద్ధ పెట్టకపోవడంతో నేడు ఎండిపోయి మోడువారి పోయాయి. నాలుగు సంవత్సరాల క్రితం పచ్చగా ఉండి ప్రజలకు ఆహ్లాదాన్ని పంచిన పల్లె ప్రకృతి వనాలు నేడు ఎండిపోయి దర్శణమిస్తుండడంతో పాటు అసాంఘీక కార్యక్రమాలకు పోకిరీలకు అడ్డగా మారి పోయాయనే ఆరోపణ లున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు మండలంలోని పల్లె ప్రకృతి వనాల దుస్థితిపై దృష్టి సారించి మండల, గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేసి పల్లె ప్రకృతి వనాలకు గత వైభవాన్ని తేవాలని ప్రజలు కోరుతున్నారు.







## బాల్యమిత్రుని భార్యకు సన్మానం

- డాక్టర్ జిల్లెల చిన్నా రెడ్డి

**టీ మీడియా, మే 16, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణానికి చెందిన చిన్నారెడ్డి బాల్య స్నేహితుడు ఎం ఏ. రఫూఖ్ యొక్క భార్య పవిత్ర మక్కాకు బయల్దేరారు. ఆమెను శాలువాతో సన్మానించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నా రెడ్డి మాట్లాడుతూ ఇస్లాం ఐదు సూత్రాలలో మక్కా యాత్ర ఐదవదని అన్నారు.ప్రతి ఒక్క ముస్లిం సోదరులు ఒక్క సారైన మక్కా హజ్ యాత్ర చేయాలన్నారు.సం. కాలంలో ఎప్పుడైనా హజ్ యాత్ర చేసే వాటిని ఉమ్రా అంటారన్నారు.ముస్లిం సోదరులు జిల్లెల చిన్నా రెడ్డికి అల్లా ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని ముస్లిం సోదరులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చిన్నారెడ్డి బాల్య స్నేహితులు బాబన్న, ఎం ఏ రఫూఖ్ వాళ్ల బంధుమిత్రులు,ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



## అఖిలపక్ష ఐక్యవేదిక వారోత్సవాలు కమిటీలు

- ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్

**టీ మీడియా, మే 16, వనపర్తి బ్యూరో :**
ప్రజా సమస్యలపైనే మా ఎజెండా, అవి పూర్తి చేయించడానికి మా పోరాటం కృషి ఉంటుందని, జిల్లాలోని ప్రతి మండలాలలో, పట్టణాలలో కమిటీలతో బలోపేతం చేసి ప్రజలకు అంకితం ఇస్తామని సతీష్ యాదవ్ తెలిపారు. శుక్రవారం వనపర్తి పట్టణ కమిటీలను వేస్తున్నామని అధ్యక్షుడిగా 12 వ వార్డు కు చెందిన రామస్వామిని, ప్రధాన కార్యదర్శిగా ఐదో వార్డు కు చెందిన కురుమూర్తిని నియమించడం జరిగింది. మా కమిటీ సభ్యులను ముఖ్యమైన వారిని మాత్రమే ప్రకటించి, మిగతా వారంతా వివిధ పార్టీలలో, సంఘాలలో ఉండి సీక్రెట్ గా (ఇంటర్నల్) పనిచేస్తారని, కొద్దికాలం కొన్ని వ్యూహాలతో ముందు కెళ్తామని, మాకు సలహాలిచ్చి మమ్మల్ని నడిపిస్తున్న మేధావులు పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎవరిని బహిరంగపరచమని, పత్రికా, మీడియా ముఖంగా తెలియజేశారు. రాబోవు ఎన్నికలలో మంచి వారిని ఎన్నుకోవాలని ప్రజలను కోరుతామని అవినీతిపరుల చిట్టాను సాక్షాధారాలతో ప్రజలకు అందిస్తామని ఈ ప్రజా వారోత్సవాల సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ యాదవ్ తోపాటు కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కొత్త గొల్ల శంకర్, బీసీ నాయకులు గౌనికాడి యాదయ్య, బిజెపి నాయకులు రవి, శివ, సీనియర్ నాయకులు బొడ్డుపల్లి సతీష్, శివకుమార్ ,కృష్ణయ్య, నాగరాజు, పుట్టపాక బాలు, పాషా తదితరులు పాల్గొన్నారు.

## వృత్యంతర శిక్షణ శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్

**టీ మీడియా, మే 16, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ వనపర్తి నందు జరుగుతున్న ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ శిబిరాన్ని సందర్శించడం జరిగింది. జిల్లా కలెక్టర్ మ్యాథమెటిక్స్ శిక్షణ శిబిరాన్ని సందర్శించి ఉపాధ్యాయులతో గణిత శాస్త్రం యొక్క లోటు పాట్లను చర్చించడం జరిగింది. మన జిల్లాలో 450 పదవ తరగతి విద్యార్థులు గణిత శాస్త్రమునందు ఫెయిల్ అయినారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోనే వెనుకబడిన విద్యార్థులకు ప్రాథమిక గణిత శాస్త్రం యొక్క పద్ధతులను తార్కిక ఆలోచన పద్ధతులను కాన్సెప్ట్ వారిగా విద్యార్థులకు బోధించాలని సూచించారు.
విద్యార్థులు గణిత శాస్త్రంలో తమ ప్రతిభను మెరుగు పరచుకుంటే మిగతా అన్ని సబ్జెక్టులలో గణితశాస్త్ర ప్రభావంతో అన్ని అంశాలలో చురుకుగా విద్యార్థులు ఉంటారని సూచించారు. జిల్లాలో గణిత శాస్త్ర అభివృద్ధి కొరకు విద్యార్థులలో తగు మెలకువలు నేర్పించుట కొరకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి వచ్చే విద్యా సంవత్సరంలో ప్రతి ఒక్క విద్యార్థి పదవ తరగతిలో ఉత్తీర్ణులు అగుటకు తన వంతు సహాయం చేస్తానని దానికి కొరకు ఉపాధ్యాయులు తగిన సమయం కేటాయించి విద్యార్థులకు గణితశాస్త్రం మెలకువలను నేర్పాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో రీజినల్ జాయింట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘనీ పరీక్షల నిర్వహణ విభాగం అధికారి గణేష్ , జిల్లా సమన్వయకర్తలు శేఖర్, మహానంది, యుగంధర్, సెంటర్ ఇన్చార్జిలు ఆనంద్, గురురాజు, జిల్లా రిసోర్స్ పర్సన్స్ లు పాల్గొన్నారు.

## దీన స్థితిలో నిరుపేద కుటుంబం

- ఆర్థిక సహాయం అందజేత

**టీ మీడియా,మే 16,గోదావరిఖని :**




గోదావరిఖని మార్కండేయ కాలనికీ చెందిన దుర్గం రాము కు భార్య రేణుక,కూతురు ఆశ్రీత,కొడుకు వంశీకృష్ణ ఉన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ పూర్తిచేసిన రాముకు రెండేళ్ల క్రితం పక్షవాతం తో పాటు కిడ్నీ సంబంధిత సమస్యలు రావడంతో మంచానికి పరిమితమయ్యాడు. పిల్లల చదువులకు డబ్బులు లేక ఆ కుటుంబం తల్లడిల్లుతోంధి. ఈ విషయం తలిసిన ఎన్టిపిసి లోని శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు స్పందించారు. శుక్రవారం నిరుపేద కుటుంబాన్ని,సమితి సభ్యులు నేరుగా కలుసుకొని కుటుంబానికి ధైర్యం చెప్పారు. 50 కిలోల బియ్యం,రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులతో పాటు రూ. 2,500 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ,ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ మాట్లాడుతూ... నిరుపేద కుటుంబాన్నీ ఆదుకునేందుకు మానవతా హృదయాలు ముందుకు రావాలని కోరారు. పిల్లల చదువు బాధ్యతలు స్వీకరించడంతో పాటు కుటుంబం పోషణకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించడానికి పలువురు స్పందించాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ద్వారా పాప సెమిస్టర్ల ఫీజ్ కడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్వచంద సంస్థల ఐక్య వేదిక తరుపున ఫైట్ ఫర్ బెస్ట్ సొసైటీ ప్రతినిధులు,ప్రతి నిధులు కంది సుజాత,జనగాం రాజేశ్వరి,లెనిన్, గౌస్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఐ వివాహానికి హజరైన పాత్రికేయులు

**టీ మీడియామే16:ఎండపల్లి :**
మండలం రాజారాంపల్లిలోని పంక్షన్ హాల్లో శుక్రవారం జరిగిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ అన్వేష్ వివాహ వేడుకల్లో మండల పాత్రికేయులు హజరై వదవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో పాత్రికేయ మిత్రులు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గౌరి ప్రభాకర్,డీజేఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్,కుమ్మరి సురేష్,సాగర్,గుండ గంగయ్య,చిల్క సతీష్, పాల్గొన్నారు.



## తెరపైకి జూరాల-పాకాల లింక్

- సాధ్యాసాధ్యలపై సర్కార్ లెక్కలు
- ప్రాజెక్టుల వారీగా వాడకం లెక్కలు తీయాలని ఆదేశాలు

**టీ మీడియా, మే 16హైదరాబాద్ బ్యూరో:**
కృష్ణ జలాలను పూర్తి స్థాయిలో వినియోగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. దీంట్లో భాగంగా జూరాల–పాకాల లింగ్? వరద కాలువను తెరపైకి తీసుకురానుంది. ఈ మేరకు బుధవారం నిర్వహించిన నీటిపారుదల ప్రాజెక్టుల సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. కృష్ణా నదిపై ఏ ప్రాంతాల్లో ఏమేరకు నీటి వినియోగం ఉందో లెక్కలు తీయాలని ఆదేశించినట్లు తెలిసింది. మే 24 లేదా 25న దీనిపై సమీక్షించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నట్లు సమాచారం. కృష్ణాతో పాటు గోదావరి బేసిన్ ప్రాజెక్టులపైనా చర్చించాలని నిర్ణయించారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని జూరాల ప్రాజెక్టు వద్ద కాలువ నిర్మించాలి. 35 రోజుల్లో రోజుకు 24 వేల క్యూసెక్కుల(2 టీఎంసీలు) చొప్పున 70 టీఎంసీల సామర్థ్యమున్న వరద జలాలు వరంగల్ జిల్లా పాకాల జలశయానికి తరలించాలనేది ప్రాజెక్టు లక్ష్యం. మార్గమధ్యలో 700 చెరువులు, కుంటలను నింపుతారు. మరో 30 టీఎంసీలను నిల్వ చేసుకునేందుకు భారీ చెరువులను వినియోగించుకునే అవకాశాలున్నాయి. లేదా ఎక్కడైనా కొత్త జలాశయాలను నిర్మించవచ్చు. ఓపెన్? కాలువ నిర్మాణం : 2013లో ఈ లింక్ నిర్మాణానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్?లో ఉత్తర్వులు జారీఅయ్యాయి. దాంట్లో ప్రధాన కాలువ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఆత్మకూరు మండలం మీదుగా రాజీవ్ భీమా రెండో దశలోని ఎడమ ప్రధాన కాలువకు సమాంతరంగా 85 కిలోమీటర్లు చేపట్టాలని ప్రభుత్వానికి ప్రదిపాదనలు పంపించారు. అక్కడి నుంచి నల్గొండ జిల్లా పరిధిలోకి వచ్చే మధ్య డిండి ప్రాజెక్టు వరకు 70 కిలోమీటర్ల సొరంగ నిర్మాణం చేపట్టాలి. తిరిగి ఇక్కడినుంచి నేరేడుగొమ్ము, పెండ్లిపాక, మల్లేపల్లి, మునుగోడు, బ్రాహ్మణవెల్లం, మోత్కూరు, తిరుమలగిరి మండలాల గుండా వరంగల్ జిల్లాలోని పాకాల వరకు ఓపెన్ కాలువ నిర్మాణాన్ని ప్రతిపాదించారు. రాజీవ్ భీమా రెండోదశ ఎత్తిపోతల్లోని ఎడమ ప్రధాన కాలువ ఆయకట్టు దెబ్బతింటుందని అధికారులు గుర్తించారు. దీంతో 2014-15లో తెలంగాణ ప్రభుత్వం రెండో ప్రతిపాదనను రూపొందించింది. దీనిలో భీమా రెండోదశ ఎత్తిపోతల కింద ఆయకట్టును కాపాడేందుకు జూరాల నుంచి కొంతదూరం కాలువ తవ్వి అక్కడినుంచి



సొరంగాన్ని మిడ్ డిండి రిజర్వాయర్ వరకు చేపట్టాలని ప్రతిపాదించారు. జూరాల– పాకాల వరద కాలువ సర్వే, సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) రూపకల్పనకు సర్వే సంస్థ వ్యాప్కోస్కు రూ. 3.03 కోట్లకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. మరుసటి సంవత్సరం బడ్జెట్లో లింక్కు రూ. 5 కోట్ల కేటాయించింది. అనంతరం ఈ ప్రాజెక్టు మరుగున పడిపోయింది.

**సీఎం ఆరా**
శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగం పనులకు ప్రతిబంధకాలు ఎదురవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం దృష్టి సారించింది. ఎస్ఎల్బీసీతో పాటే ఏపీలో చేపట్టిన వెలిగొండ సొరంగం పనులు ఎలా పూర్తయ్యాయో అధ్యయనం చేయాలని ఇంజినీర్లను ఆదేశించినట్లు తెలిసింది. ఎస్ఎల్బీసీని టన్నెల్ బోర్ మిషన్(టీబీఎం) ద్వారా తవ్వకం చేపట్టారు. వెలిగొండను డ్రిల్లింగ్, బ్లాస్టింగ్ పద్ధతిలో(డీబీఎం) పూర్తి చేసినట్లు ఇంజినీర్లు వివరించారు. ఏపీలో లేని ఇబ్బందులు ఇక్కడ ఎందుకు వస్తున్నాయని సీఎం ఆరా తీసినట్లు సమాచారం. ఎన్జీటీ కేసు నేపథ్యంలో పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల్లో ఒక టీఎంసీ జలాలు తాగునీటి వినియోగానికి అనుమతులు ఉన్నాయి. దీంతోపాటు సాగునీటి వినియోగానికి వీలున్నచోట్ల డిస్ట్రిబ్యూటరీ నెట్వర్క్లను నిర్మించాలని ముఖ్యమంత్రి ఇంజినీర్లను ఆదేశించినట్లు తెలిసింది. బోర్డు సిబ్బందికి వేతనాల సమస్య ఉత్పన్నమయ్యే పరిస్థితి ఉందని గోదావరి బోర్డు ఛైర్మన్ ప్రధాన్ సీఎంతో భేటీలో వివరించగా పరిశీలన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్.. ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శికి సూచించినట్లు తెలిసింది. కృష్ణా బోర్డుకు సంబంధించి టెలిమెట్రీ పరికరాల ఏర్పాటు, టెండర్ల నిర్వహణపై సీఎం బోర్డు అధికారులను ఆరా తీసినట్లు సమాచారం. అవసరాలకు తగ్గట్లు గా విద్యుత్



## ప్రజల కోసం పరితపించే వ్యక్తి నిరంజన్ రెడ్డి

- గట్టు యాదవ్, లక్ష్మారెడ్డి

**టీ మీడియా, మే 16, వనపర్తి బ్యూరో :**
గెలిచినా ఓడిన నిత్యం ప్రజల కోసం పరితపించే నిరంజన్ రెడ్డి ఎక్కడ? కుంభకర్ణుడిలాగ ఆరు నెలలకోసారి నిద్రలేచి నిరంజన్ రెడ్డినీ తిట్టే నీవు ఎక్కడ మేఘారెడ్డి? నిరంజన్ రెడ్డినీ ఉరితీయడం కాదు నిన్ను ఊరి పొలిమేరలు దాటించే రోజులు దగ్గర పడ్డాయి అని జిల్లా పార్టీ అధ్యక్షులు, గట్టు యాదవ్ . మార్కెట్ మాజీ ఛైర్మెన్ లక్ష్మారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే అసహనం వీడండి. ఎన్నికలలో మీరిచ్చిన వాగ్దానాల సంగతేంటో ప్రజలకు చెప్పాలని,18 నెలలు అయ్యింది పద్దెనిమిది పైసల పనిలేదు, పేపర్ పులిలాగ వచ్చాయి 1000 కోట్లు, రానున్నాయి 1000 కోట్లు అంటూ ఊరించడమే పనిగా పెట్టుకొని ప్రజలను ఏమార్చినట్లు ప్రతిపక్షాలను ఏమార్చాలని చూస్తే తగ్గేదే లేదు గుర్తు పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. నిరంజన్ రెడ్డి స్వగృహంలో జరిగిన పత్రికా సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, మాజీ మార్కెట్ ఛైర్మెన్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మేఘారెడ్డి మెగా బ్రోకర్ గా మారిన వైనం. చావులకు ఎదురు చూసుకుంటూ రూ. 5 వేలు ఇస్తున్న అని గొప్పగా ప్రచారంచేసుకుంటున్నారు .ఎవ్వరికి సాయం చేసినా ప్రచారం చేసుకోలేదు. 30ఎకరాలు సంతకు ఇప్పిస్తా ఆంటీవి ఎక్కడ పోయింది పెబ్బేరు ప్రజలకు చెప్పాలి. రెవెల్లి మండలంలో తలపనూరు గ్రామని నాగర్ కర్నూల్ కలుపుతా అని ఆచరణ సాధ్యం కాని హామీ ఇస్తివి ప్రజలకు సమాధానం చెప్పాలి. ఎదుల రిజర్వాయర్ నుండి నల్లగొండకు నీళ్ల తరలించడానికి రైతుల భూములకు నష్టం జరిగే విధంగా కాంట్రాక్టర్లకు లాభం చేకూరేవిధంగా ప్రభుత్వం జీ.ఓ ఇస్తే నిద్రపోతున్నారా. ప్రజలకు సమాధానం చెప్పాలి. గణప సముద్రము నీటి మునక రైతులకు 12లక్షలు కాదు 20లక్షలు ఇప్పిస్తా ఆంటీవి. వనపర్తి పట్టణములో దశాబ్దాల కల రోడ్ల విస్తరణ నిరంజన్ రెడ్డి సాధిస్తే 10శాతం పనులు పూర్తి చేయలేకపోవడం మీ అసమర్థత, ఐ.టి హబ్,పాలిటెక్నిక్ ఆధునీకరణ ఎంతవరకు వచ్చింది. 160 కోట్లతో మోడల్ హైస్కూల్ ఎక్కడ,ఇంటిగ్రేటెడ్ విద్యా సముదాయం ఎక్కడ? జర్నలిస్టులకు ప్లాట్లు ఇస్తా అని మా నాయకుడిపై బురదచల్లి వాళ్లను మచ్చిక చేసుకొని నేడు వాళ్ళ ఊసే ఎత్తడం లేదు. మేఘారెడ్డి. పిన్న వయసులో అదృష్టం కొద్ది ఎమ్మెల్యే అయ్యావు. నిరంజన్ రెడ్డి చేసిన అభివృద్ధిని మించి అభివృద్ధి చేసి మంచి పేరు తెచ్చుకోవాలని సూచిస్తున్నము అన్నారు. ఈ సమావేశములో స్టార్. రహీమ్,జోహెబ్ హుస్సేన్,సునీల్ వాల్మీకి,చిట్యాల. రాము పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే వ్యక్తిగత దూషణలా


- తెలంగాణ ముదిరాజ్ సంఘం

**టీ మీడియా,మే 16,గోదావరిఖని :**
మల్కాజిగిరి పార్లమెంట్ ప్రాంతంలో పేదల ఇల్లు ప్రభుత్వం అన్యాయంగా కూల్చుతుందని పేదలు, ఎంపీ ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకువెళ్లిన క్రమంలో వారికి అన్యాయం చేయొద్దని పేదలకు అండగా నిలిచి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కాంగ్రెస్ నాయకులు ఈటల రాజేందర్ పై వ్యక్తిగత దూషణలకు దిగడాన్ని తెలంగాణ ముదిరాజ్ లోకం తీవ్రంగా ఖండిస్తుందని పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పిడుగు కృష్ణ ముదిరాజ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ... అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని గానీ ప్రభుత్వాన్ని గాని పేదల పక్షాన ప్రజా సమస్యలను ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు ప్రజలు ప్రశ్నిస్తూనే ఉంటారని ప్రభుత్వంలో ఉన్నవారు ప్రభుత్వ పార్టీ నాయకులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంటుందని, అలా కాకుండా మమ్మల్ని ఎవరూ ప్రశ్నించవద్దు అనే విధంగా ఉద్యమకారుడు ముదిరాజుల ముద్దుబిడ్డ, పేద ప్రజల ఆశా పెన్నిధి మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ పేద ప్రజల పక్షాన మాట్లాడితే వ్యక్తిగత దూషణలతో పాటు కులం పేరు తీసి ముదిరాజ్ కులాన్ని కించపరిచే విధంగా మాట్లాడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతిపక్షాలను ప్రజలను భాగస్వామ్యులు చేయాలి కానీ ప్రశ్నించే వారిపై వ్యక్తిగతంగా దాడులకు దిగడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పిల్లి శివయ్య ముదిరాజ్,జిల్లా నాయకులు దబ్బెట శంకర్ ముదిరాజ్,అప్ప రాజు ప్రభాకర్ ముదిరాజ్, గైక్వాడి రజనీకాంత్ ముదిరాజ్, బొజ్జ రాజనర్సు ముదిరాజ్,పిల్లి సంపత్ ముదిరాజ్,బర్ల మల్లయ్య ముదిరాజ్,గొడుగు రవికుమార్ ముదిరాజ్, కన్నెబోయిన మహేందర్ ముదిరాజ్,తాళ్ల శ్యామ్ ముదిరాజ్,మంద రాజేష్ ముదిరాజ్,సుద్దాల సాయి చరణ్ ముదిరాజ్,మబ్బు వంశీ ముదిరాజ్,నీలం కుమార్ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి

- బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

**టీ మీడియా, మే 16, మేడ్చల్ :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీల సభ్యులు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అదే విధంగా పలు ప్రాంతాలలో జరగబోయే వివిధ శుభకార్యాల వేడుకల్లో మరియు వివాహ వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికను అందజేశారు.






## మినరల్ వాటర్తో ఆరోగ్యం పదిలం

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**టీ మీడియా, మే 16, వనపర్తి బ్యూరో :**




మినరల్ వాటర్ తాగితే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శుక్రవారం పెబ్బేరు మండలం అయ్యావారిపల్లిలో కమ్యూనిటీ ప్యూరీ వాటర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వాటర్ ప్లాంట్ ను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మనిషికి నీరు జీవనాధారమని ఆరోగ్యంగా జీవించడానికి స్వచ్ఛమైన నీటిని తాగాలని ఈ మినరల్ వాటర్ వల్ల లవణాలలతో కూడిన నీరు లభిస్తుందని తెలిపారు. ఇది సాధారణంగా సహజ మినరల్ స్ప్రింగ్స్ నుండి వస్తుంది. ఈ నీటిలో లవణాలు, ఇతర ఖనిజాలు ఉంటాయని అన్నారు. ఇవి ప్రత్యేకమైన రుచిని ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయని ఇందులో కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి పోషకాలు అదనంగా ఉంటాయన్నారు. జీర్ణక్రియ మెరుగు పరుస్తూ మూత్ర పిండాలు శుభ్రపరుస్తాయనీ, రక్తపోటును తగ్గిస్తుందనీ ఎముకలను బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. వీటిలో సాధారణ నీటి కంటే ఎక్కువ ప్రయోజనాలు ఉన్నందువలన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎక్సైజ్ సీఐ, వెంకట్ రెడ్డి, కమ్యూనిటీ ప్యూర్ వాటర్ సంస్థ మేనేజర్, రమేష్, సంస్థ ప్రతినిధులు శ్రీనివాసరావు, ముజీబ్, గ్రామ పెద్దలు దేవాలయం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**పదోన్నతులు బాధ్యతను పెంచుతాయి**
ఏఎస్సై నుండి ఎస్సైలుగా పదోన్నతి పొందిన (4) పోలీసులను అభినందించి పదోన్నతి చిహ్నాన్ని అలంకరించిన ఎస్పీ. పోలీసు వ్యవస్థలో నిరంతరంగా సేవలందించి ఈరోజు పదోన్నతి పొందుతున్న రేవల్లి పోలీస్టేషన్ ఏఎస్సై, పి, మల్లయ్య , వీపనగండ్ల పోలీస్టేషన్ ఏఎస్సై, ఎ,చంద్రారెడ్డి, పెద్దమందడి పోలీస్టేషన్ ఏ ఎస్సై,మహ్మద్ నాయీముద్దీన్, చిన్నంబావి పోలీస్టేషన్ ఏఎస్సై, జయన్నలు, ఎస్సైలుగా, పదోన్నతి పొందిన పోలీసులు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. పదోన్నతి పోలీసులకు ఎస్పీ పదోన్నతి చిహ్నాలను అలంకరించి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వు ఇన్స్పెక్టర్, అప్పల నాయుడు,పదోన్నతి పొందిన ఎస్సైలు కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# సన్నబియ్యం ఇస్తున్నా అవే పరిస్థితులు

- అమ్మేసుకుంటున్న లబ్ధిదారులు
- కేజీ రూ.25, రూ.30కి కొంటున్న డీలర్లు



**టిమీడియా, మే 16, హైదరాబాద్ బ్యూరో:** రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆకలి తీర్చాలన్న ఉద్దేశంతో రేషన్? దుకాణాల ద్వారా ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తోంది. దొడ్డు బియ్యం సమయంలో ఎన్నో అక్రమాలు చోటుచేసుకున్నాయనే కారణంతో ప్రభుత్వం ఉగాది నుంచి ఉచితంగా సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టింది. అయినా అక్రమార్కుల తీరు మారడం లేదు. వారు అడ్డదారులు తొక్కుకుంటూ, వెతుక్కుంటూ, పని కానిచ్చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

### దొందూ దొందే

ప్రభుత్వం నెలనెలా సకాలంలో రేషన్? డీలర్లకు బియ్యం సరఫరా చేస్తుంది. బియ్యం వదిలించుకోవాలని భావించే లబ్ధిదారులు, రేషన్? డీలర్లు ఒక్కటై అక్రమ తంతు కొనసాగిస్తూనే ఉన్నారు. బియ్యం వద్దు అనుకునే లబ్ధిదారులు రేషన్? డీలర్లతో ముందే ఒక అవగాహనకు వస్తున్నారు. ఆ లబ్ధిదారుడు రేషన్? షాపుకు వెళ్లగానే మీకు బియ్యం కావాలా? డబ్బులు కావాలా? అని అడిగి ఏది కావాలంటే అది గుట్టుచప్పుడు కాకుండా ఇచ్చేస్తున్నారు. బయో మెట్రిక్? యంత్రంపై వేలి ముద్ర పెట్టి కొందరు అక్కడే డబ్బులు తీసుకుంటే, మరికొంత మంది ఆ తర్వాత తీసుకుంటున్నారు.ఈ తంతు అంతా ఇటు రేషన్? డీలర్?, లబ్ధిదారుడి సమ్మతంతోనే నిరంతరం జరుగుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. దొడ్డు బియ్యం తరహా అక్రమాలు సన్న బియ్యంలో కొంత వరకు జరగవని ప్రభుత్వం భావించినా, అక్రమ తంతు కొనసాగుతూనే ఉంది. సన్నబియ్యానికి కూడా కొందరు రుచిగా లేవని, దొడ్డు బియ్యం తింటేనే ఆకలి తగ్గుతుందనే సాకులతో శ్రామికులు సన్నబియ్యాన్ని దళారులకు రూ. 25-రూ. 30 చొప్పున అమ్మేస్తున్నారు. ఈ ప్రక్రియలో డీలర్ల తప్పిదం ఎంతైతే ఉందో, అదే స్థాయిలో లబ్ధిదారుల తప్పిదం కూడా ఉందనే ఆరోపణలు వస్తున్నాయి.

### రేషన్ కార్డు రద్దయితే పథకాలు కట్

ఇటీవల మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని అచ్చలాపూర్?లో దళారులకు బియ్యం విక్రయించిన 11 మంది లబ్ధిదారుల రేషన్? కార్డులను అధికారులు రద్దు చేశారు. ఇప్పటి పరిస్థితుల్లో రేషన్?కార్డు ప్రామాణికంగానే అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయి. అలాంటిది రేషన్?కార్డే రద్దయితే పథకాలు కోల్పోవాల్సి వచ్చి కల్యాణలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, గృహజ్యోతి, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఇతరత్రా పత్రాలకు ఇక్కట్లు తప్పవనే విషయాన్ని గ్రహించాలి. అలాంటి పరిస్థితులు రాకుండా ఉండాలంటే సంక్షేమ పథకాలను సక్రమంగా వినియోగించుకునే మంచిగా ఉంటుంది.

## సాయం చేస్తారా' అని అడిగారా

- అబ్బాయిలు జాగ్రత్త పడాల్సిందే



**టీ మీడీయా, మే 16హైదరాబాద్ బ్యూరో:** హైదరాబాద్?లో కి'లేడీ'లు కొత్త ఎత్తులు వేస్తున్నారు. వలపు విసిరి సాయం కోరుతు నిలువునా దోచేస్తున్నారు. ఇలాంటి వారిపై సానుభూతి చూపిస్తే ఇబ్బందులు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు. వీళ్ల బారిన పడి డబ్బులు, నగదు, ఫోన్లు పోగొట్టుకున్న వారు, విషయం బయటికి తెలిస్తే పరువు పోతుందనే భయంతో పోలీస్? స్టేషన్?లో మెట్లు ఎక్కడం లేదు. బాధితులు ముందుకొచ్చి ఫిర్యాదు చేస్తే వివరాలు గుట్టుగా ఉంచుతామని పోలీసులు భరోసా ఇస్తున్నారు.సీసీటీవీ ఫుటేజీతో బయటపడ్డ నిజం : వరంగల్‌కు చెందిన ఓ యువతి కానిస్టేబుళ్లు, హోంగార్డులను లక్ష్యంగా చేసుకొని 'మీ ఫోన్ ఇస్తే మా వాళ్లకు చేసుకుంటానని' మాటలు కలిపేది. తమ వారితో మాట్లాడి ఫోన్ తిరిగి ఇచ్చేసేది. అర్ధరాత్రి దాటాక చాటింగ్ చేస్తూ ఫొటోలు పంపేది. మరుసటి రోజు వ్యక్తిగతంగా కలవాలని కోరేది. అలా వెళ్లిన వారిని డబ్బులు డిమాండ్ చేసేది. ఇవ్వకుంటే తనపై అత్యాచారయత్నం చేశారని పోలీసులకు ఫిర్యాదు చేస్తానంటూ బెదిరింపులకు గురిచేసేది. ఇటీవల సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ సమీపంలో ఒక కానిస్టేబుల్‌ను ఇదే తరహాలో బెదిరించి రూ.లక్ష దోచుకుంది. మరో కానిస్టేబుల్‌నూ ఇదే తరహాలో బోల్తా కొట్టించాలని యత్నించి విఫలమైంది. పోలీసులు క్షేత్రస్థాయిలో సీసీ కెమెరాల ఫుటేజ్ పరిశీలిస్తే అసలు విషయం బయటపడింది. దీంతో యువతిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.


**లిఫ్ట్ అడిగి బెదిరింపులకు దిగి :** హైదరాబాద్?లోని ప్రధాన బస్‌స్టేషన్లు, రైల్వే, మెట్రోస్టేషన్ల వద్ద పాగా వేస్తారు. చేతిలో బ్యాగుతో దూర ప్రాంతం నుంచి వచ్చినట్టు కనిపిస్తారు. బైక్‌పై వెళ్లే వారిని లిఫ్ట్? అడుగుతారు. వారిని మాటల్లో పెట్టి వివరాలు తెలుసుకుంటారు. పర్సులు, సెల్‌ఫోన్లు కొట్టేస్తారు. గమనించి గట్టిగా ప్రశ్నిస్తే తమ చేయి పట్టుకొని అల్లరి చేస్తున్నారని గొడవ చేస్తామంటూ బెదిరించి అక్కడి నుంచి మాయమవుతారు. మలక్‌పేట్ సమీపంలో ఒక ప్రైవేటు ఉద్యోగి ఇదే తరహాలో సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. బైక్‌పై వస్తుంటే జారిపడిపోయిందని ఫిర్యాదు చేశాడు. పోలీసుల దర్యాప్తులో మహిళ కొట్టేసినట్టు గుర్తించారు.గతంలోనూ సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ఇద్దరు మహిళలు ద్విచక్ర వాహనదారులను లక్ష్యంగా చేసుకొని మోసాలకు పాల్పడ్డారు. జేబీఎస్ వద్ద కాపుగాసి బైక్‌పై వెళ్లేవారిని లక్ష్యంగా చేసుకునేవారు. మధ్య వయస్కులను ఆపి ఫలానాచోట దింపాలని కోరి, అక్కడికెళ్లాక నగదు, నగలివ్వాలని డిమాండ్ చేసేవారు. బోయినపల్లి వద్ద ఒకరిని ఇలాగే బెదిరించి నగదు తీసుకొని మాయమయ్యారు. శివారు ప్రాంతాల్లో ఈ తరహా మోసాలకు పాల్పడ్డ వీరిని పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపారు. విడుదల కాగానే మళ్లీ హల్‌చల్ చేస్తున్నట్టు సమాచారం.




## జాతీయ డెంగ్యూ వ్యాధి నివారణ దినోత్సవం


**టీ మీడియా, మే 16, వనపర్తి బ్యూరో :** జాతీయ డెంగ్యూ వ్యాధి నివారణ దినోత్సవం సందర్బంగా జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధికారి డా అల్లె శ్రీనివాసులు అధ్యక్షతన జిల్లాల్లోని జిల్లా అధికారులకు ప్రభుత్వ వైద్యాధికారులకు ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్ల కు, ప్రైవేట్ డయాగ్నోస్టిక్ పరీక్ష కేంద్రాల ల్యాబ్ టెక్నీషన్లకు జిల్లా సమన్వయ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నివారణ కార్యక్రమాల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల మధ్య సమన్వయంతో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ బాధ్యత చేయాలని,వ్యాధి కారకం గుర్తించి అవసరమైన స్వతర చర్య వల్ల వ్యాధి ప్రబలే అవకాశం ఉండదని, నీటి నిలువ ఉండే ప్రదేశములను, మురికి కాలువలు పరిశుభ్రం చేయాలి, పాత టైరులు,పాత సీసాలు,డబ్బలు,కొబ్బరికాయలో నీటి నిలువ లేకుండ చేయాలి. ఇప్పటినుంచే ప్రతి శుక్రవారం పారిశుధ్య మరియు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం వర్షకాలంలో వచ్చే సీజినల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలు చేయాలని,వర్ష కాలంలో మంగళవారం, శుక్రవారం పరిసరాల పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలు చేపట్టాలని సూచించినారు.ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల యందు డెంగ్యూ రాపిడ్ టెస్టులు ఎక్కువగా చేయాలి,రాపిడ్ టెస్టు పాజిటవ్ వచ్చిన వారికీ ఏలిసా టెస్టు ఖచ్చితంగా చేయించుట,పాజిటవ్ కేసు వచ్చిన పరిసరాల్లో వ్యాధి కారకలను గుర్తించి అవసరమైన చర్యలను తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జీజీహెచ్ సూపర్డెంట్ డా రంగారావు, డి సి హెచ్ ఎస్ డా చైతన్య గౌడ్, ఉప జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా బండారి శ్రీనివాసులు, ప్రొగాం అధికారి డా సాయి నాథ్ రెడ్డి ఇతర ప్రొగం అధికారులు డా రామచంద్ర రావు,డా జాన్సి,డా పరిమళ, డా మంజుల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది, ల్యాబ్ నిర్వాహకులు, ల్యాబ్ టెక్నీషన్లు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఎలక్ట్రానిక్ చిప్ ఆధారిత పాస్‌పోర్టులు




**టీ మీడీయా, మే 16, హైదరాబాద్:** తెలంగాణ పాస్‌పోర్ట్ దరఖాస్తుదారులకు శుభవార్త. త్వరలోనే ఎలక్ట్రానిక్ చిప్ ఆధారిత పాస్‌పోర్టులతో విమానాల్లో ప్రయాణించవచ్చు. విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) సూచనలతో హైదరాబాద్‌లో 'ఈ-చిప్ పాస్‌పోర్ట్' జారీని ప్రారంభించేందుకు తెలంగాణ ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం (ఆర్పీవో) అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నది. 12 నగరాల్లో చేపట్టనున్న పైలట్ ప్రాజెక్ట్‌లో హైదరాబాద్‌ను కూడా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎంచుకున్నది. చెన్నై, నాగ్‌పూర్, భువనేశ్వర్, జమ్ము, గోవా, సిమ్లా, రాయ్‌పూర్, అమృత్‌సర్, జైపూర్, సూరత్, రాంచీలో కూడా ఈచిప్పాస్‌పోర్ట్' జారీని ప్రారంభించనున్నారు. కాగా, కొత్త ఈ-చిప్ ఆధారిత పాస్‌పోర్ట్ ప్రస్తుత పాస్‌పోర్ట్‌ను పోలి ఉంటుంది. అయితే అత్యంత అధునాతన భద్రతా వ్యవస్థతో కూడిన చిప్‌ను కలిగి ఉంటుంది. దరఖాస్తుదారుడి పూర్తి వివరాలు ఈ చిప్‌లో నిక్షిప్తమై ఉంటాయి. బయోమెట్రిక్ డేటా, డిజిటల్ సైన్‌తో సహా పలు ప్రత్యేకతలు ఇందులో ఉంటాయి. దీంతో ఎయిర్‌పోర్టుల్లో సులువుగా ప్రయాణికుడి వివరాలు తెలుసుకోవచ్చు. దేశంతోపాటు విదేశాల్లోని అన్ని రాయబార కార్యాలయాలు ఈ-పాస్‌పోర్ట్ ప్రాజెక్టుతో అనుసంధానమవుతాయి. అమెరికా, బ్రిటన్‌లోని భారత రాయబార కార్యాలయాల్లో ఇది ఇప్పటికే అందుబాటులోకి వచ్చింది.మరోవైపు నాసిక్‌లోని ఇండియన్ సెక్యూరిటీ ప్రెస్‌లో ఈ-పాస్‌పోర్ట్‌ను తయారు చేసి ముద్రిస్తారు. ఆర్ఎఫ్ఐడీ చిప్, యాంటెన్నా కవర్‌లో నిక్షిప్తమై ఉంటాయి. బంగారు రంగు చిహ్నం కింద ఎలక్ట్రానిక్ పాస్ట్‌పోర్ట్‌గా పేర్కొంటారు. ఈ-చిప్ పాస్‌పోర్ట్‌ను ట్యాంపరింగ్ చేయడానికి వీలులేదు. ఎవరైనా చిప్‌ను ట్యాంపరింగ్ చేయడానికి ప్రయత్నిస్తే పాస్‌పోర్ట్ సేవా వ్యవస్థకు హెచ్చరిక అందుతుంది. దీంతో పాస్‌పోర్ట్ దుర్వినియోగాన్ని అడ్డుకోవచ్చు.కాగా, సాధారణ పాస్‌పోర్ట్ జారీకి వారం నుంచి పది రోజులు పడుతుంది. అయితే కొత్త ఈ-చిప్ పాస్‌పోర్ట్ కేవలం ఏడు రోజుల్లో జారీ అవుతుంది. ఇప్పటికే ఉన్న పాస్‌పోర్ట్‌లు కూడా కొనసాగుతాయని ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం అధికారులు తెలిపారు. కొత్త ఈ-చిప్ పాస్‌పోర్ట్ జారీ తర్వాత ఆటోమేటిక్‌గా పాత పాస్‌పోర్ట్ రద్దవుతుందని చెప్పారు.మరోవైపు దరఖాస్తుదారులు www.passportindia.gov.in ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా లాగిన్ లేదా సమీపంలోని పాస్‌పోర్ట్ సేవా కేంద్రం లేదా పోస్ట్ ఆఫీస్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రంలో అపాయింట్‌మెంట్ ద్వారా ఈ-పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. సాధారణ, తత్కాల్‌తో సహా సుమారు 5,000 పాస్‌పోర్ట్ దరఖాస్తులను తెలంగాణ ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం ప్రాసెస్ చేస్తుంది.

## ఎల్‌ఓసీ అందజేసిన జిల్లెల చిన్నారెడ్డి



**టీ మీడీయా, మే 16, వనపర్తి బ్యూరో:** హైదరాబాద్ బోయిన్ పల్లి కాలనీకి చెందినబత్తిన హరి కృష్ణ గత మూడు సంవత్సరాల నుండి బోన్ ట్యూమర్ కు సంబంధించిన సమస్యతో చాలా బాధపడుతున్నాడు . మెరుగైన వైద్యం కోసం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి 4 లక్షల ఎల్ఓసి తక్షణమే ఇప్పించటం జరిగింది. నిమ్స్ డాక్టర్స్ తో మాట్లాడి వెంటనే శస్త్ర చికిత్స కు ఏర్పాట్లు చేయటం జరిగింది.హరికృష్ణ కుటుంబ సభ్యులు చిన్నా రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అదే విధంగా వనపర్తి పట్టణం 7వ వార్డుకు చెందిన మన్నెంకొండ అనారోగ్యం చెందటం కారణంగా వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్ కి తెలియచేయగా ఆసుపత్రి ఖర్చుల అయినందున ముఖ్యమంత్రి సహాయ నిది కొరకు దరఖాస్తు చేయడం జరిగింది.మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కును కదిరే రాములు యాదవ్ వారికి అందచేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో గడ్డం వినోద్, రాము, రామ్ చరణ్, భాను, కురుమూర్తి పాల్గొన్నారు.

# 48 గంటలలో రైతుల ఖాతాలకు డబ్బులు

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




**టీ మీడీయా, మే 16హైదరాబాద్ బ్యూరో:** కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ పారదర్శకంగా నిర్వహించి 48 గంటలలో రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేయడం జరుగుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుండి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుతో కలిసి వరి ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం సేకరణ సాఫీగా చేపట్టాలన్నారు. అకాల వర్షాలు కురుస్తునందున ధాన్యం తడిసిపోకుండా టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలన్నారు. అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని వాహనాలలో లోడింగ్ చేసి ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ఇందుకు జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలం అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ,లి జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ ఎలాంటి అవంతరాలకు తాగులేకుండా సాఫీగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో ఇప్పటికే 34 వేల 300 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి రైతుల ఖాతాలకు ఎప్పటికప్పుడు డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ధాన్యం ఎంత వచ్చినా ప్రభుత్వం చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. రానున్న పది రోజుల్లో జిల్లాలో మిగిలిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయడానికి ప్రణాళిక లు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అందరు మిల్లర్లు తోపాటు ఇతర జిల్లాలోని మిల్లర్లతో కూడా సమన్వయంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్లు డి. వేణుగోపాల్, విద్యచందన, పౌరసరఫరాల అధికారి రుక్మిణి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ త్రినాధ్ బాబు, వ్యవసాయ శాఖ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఇకపై వాట్సాప్‌లో సదరం స్లాట్ బుకింగ్

- మంత్రి డోలా




**టీ మీడీయా, మే 16, అమరావతి బ్యూరో :** వికలాంగులకు సదరం సర్టిఫికెట్లు మంజూరును మరింత సరళతరం చేసేందుకు మనమిత్రా వాట్సాప్ గవర్నెన్స్‌లో స్లాట్ బుకింగ్‌కు అవకాశం కల్పించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను వికలాంగులు, వృద్ధుల సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయులు ఆదేశించారు. సదరం స్లాట్ బుకింగ్ సేవలు ఇప్పటికే సచివాలయాలు, మీసేవా కేంద్రాల్లో అందుబాటులో ఉండగా, ఇకపై వాట్సాప్‌లో కూడా పొందే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. వెలగపూడిలోని సచివాలయంలో వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమంపై సంబంధిత అధికారులతో శుక్రవారం ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వికలాంగులకు గుర్తింపు కార్డులు అందజేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ గుర్తింపు కార్డుల్లో వికలాంగుల అంగవైకల్య శాతం, ఇతర వివరాలు పొందుపరుస్తారని తెలిపారు. గుర్తింపు కార్డుల తయారీ, జారీకి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. సదరం స్లాట్ బుక్ చేసుకున్న రోజు నుంచి నెల రోజుల లోపు సదరం సర్టిఫికెట్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సుదూర ప్రాంతాలు, గిరిజన తండాల నుంచి వచ్చే వికలాంగులకు ఇబ్బందులు లేకుండా సదరం క్యాంపులు నిర్వహించాలన్నారు. 70 ఏళ్లు వయసు దాటిన వృద్ధులు ప్రతి ఒక్కరికీ పిఎం జన్ ఆరోగ్య యోజన (పిఎం జెఎవై) పథకంలో రూ.5 లక్షల ఉచిత వైద్యం అందిస్తామని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ, వార్డు సచివాలయాల డైరెక్టర్ శివప్రసాద్, వికలాంగులు, వృద్ధుల సంక్షేమశాఖ ఉన్నతాధికారులు పాల్గన్నారు.

## హైదరాబాద్-వైజాగ్ 8 గంటల్లో దూసుకెళ్లవచ్చు

(మొదటిపేజీ తరువాయి...)



గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ జాతీయ రహదారి నిర్మాణం చేపట్టారు. దేవరపల్లి-తల్లాడ జాతీయ రహదారి డైమండ్ జంక్షన్?కు రెండు కిలోమీటర్ల దూరంలో గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రారంభమవుతుంది. 162 కిలోమీటర్ల దూరం ఉన్న నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ హైవే-365 ను పచ్చని పొలాల మధ్య ఏర్పాటు చేస్తున్నారు. సుమారు 4,609 కోట్ల రూపాయలతో నిర్మించే ఈ రోడ్డుకు 31 గ్రామాల్లో 19వందల 96 ఎకరాలను కేంద్ర ప్రభుత్వం సేకరించింది.

### మలుపులకు చెక్?!

తూర్పు గోదావరి జిల్లా పరిధిలో 56.7 కిలోమీటర్ల మేర ఈ రహదారి విస్తరించింది. దీనిని రెండు ప్రాజెక్టులుగా చేపట్టారు. గత ఏడాది డిసెంబర్ నాటికి నిర్మాణం పూర్తి కావాల్సి ఉంది. మొదటి ప్రాజెక్ట్?లో 90 శాతం పనులు పూర్తవ్వగా రెండో ప్రాజెక్ట్ లో 70 శాతం మాత్రమే చేశారు. ఇంకా మూడు కిలోమీటర్ల మేర అసలు రహదారి పనులు మొదలు పెట్టలేదు. భూ సేకరణ అంశం కొలిక్కి రాకపోవడంతో మూడు కిలోమీటర్లు పనులు నిలిచిపోయాయి.ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారిని హైదరాబాద్ - విశాఖ మధ్య దూరం తగ్గించేందుకు ప్రధానంగా నిర్మిస్తున్నారు. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లాలంటే 676 కిలోమీటర్లు 12 గంటలపాటు ప్రయాణించాలి. ప్రధానంగా విజయవాడ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. ఈ నూతన రహదారి పూర్తయితే విజయవాడ వెళ్లకుండానే సుమారు 125 కిలోమీటర్ల మేర దూరం తగ్గుతుంది. 8 గంటల్లోనే విశాఖ నుంచి హైదరాబాద్ చేరుకోవచ్చు.

### డబ్బు, సమయం ఆదా

నాలుగు లేన్ల యాక్సెస్ కంట్రోల్డ్ జాతీయ రహదారి 162 కిలోమీటర్ల దూరంలో కేవలం 8 చోట్ల మాత్రమే దీనిపై ప్రవేశించడానికి వీలుంది. తెలంగాణాలోని ఖమ్మం, వైరా, కల్లూరు, సత్తుపల్లి ఏపీలో తిరువూరు, జంగారెడ్డిగూడెం, గురవాయిగూడెం, దేవరపల్లి వద్ద మాత్రమే ఈ రహదారిపైకి రావడానికి అనుసంధాన రహదారులు ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ పరిధిలో నాలుగు చోట్ల టోల్ ప్లాజాలు, విశ్రాంతి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. మూడు కిలోమీటర్ల పరిధిలో భూ సేకరణ అంశం కొలిక్కి వస్తే అక్కడ కూడా నిర్మాణం చేపట్టి రహదారిని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## గుజరాత్ సమాచార్'

(మొదటిపేజీ తరువాయి...)

అందిస్తోందని, కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించే నివేదికలను ప్రచురిస్తున్నందున పత్రికను, యజమానులను ఈడి లక్ష్యంగా చేసుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ప్రజాస్వామ్య గొంతుకను అణచివేసే కుట్ర : రాహుల్‌గాంధీ**

గుజరాత్ సమాచార్ సహ వ్యవస్థాపకుడు బాహుబలి షాను నిర్బంధించడం దేశ ప్రజాస్వామ్య గొంతుకను అణచివేసే కుట్రగా లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. దేశాన్ని దండన లేదా భయంతో నడపలేరని, సత్యం, రాజ్యాంగంతో భారత్ పరిపాలించబడుతుందని శుక్రవారం ఎక్స్‌లో పేర్కొన్నారు. అధికారాన్ని జవాబు దారీగా ఉంచే వార్తాపత్రికలను మూసివేయడమంటే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని అర్థం చేసుకోవాలని అన్నారు. గుజరాత్ సమాచార్‌ను నిశ్శబ్దం చేసే ప్రయత్నం కేవలం ఒక వార్తాపత్రిక గొంతునే కాదు, మొత్తం ప్రజాస్వామ్యం గొంతును అణచివేసేందుకు చేసిన మరో కుట్ర అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాహుబలి షా నిర్బంధం ఇప్పుడు మోడీ ప్రభుత్వం గుర్తింపుగా మారిన భయంతో కూడిన రాజకీయాల్లో ఒక భాగమని అన్నారు.




## పిల్లలమర్రి అందాలకు ముద్దుగుమ్మలు వావ్

- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన అధికారులు

**టీ మీడియా,మే 16,మహబూబ్?నగర్? :** మహబూబ్?నగర్? జిల్లాలోని 700 ఏళ్లనాటి పిల్లలమర్రిని ప్రపంచ సుందరీమణులు సందర్శించారు. పిల్లలమర్రి చరిత్ర, ప్రాముఖ్యతను అధికారులు వారికి వివరించారు. మే 10 నుంచి హైదరాబాద్?లో మిస్? వరల్డ్? 2025 పోటీలు జరుగుతున్నాయి. ఈ పోటీల్లో భాగంగా ఇవాళ 22 మంది అందగత్తెలతో కూడిన బృందం పిల్లలమర్రిని సందర్శించింది. అక్కడే ఉన్న విజయనగర కాలంనాటి రాజరాజేశ్వర ఆలయాన్ని సందర్శించారు. అక్కడి నుంచి సమీపంలోని పురావస్తుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మ్యూజియాన్ని వీక్షించారు. 16, 17, 18వ శతాబ్దం కాలం నాటి వస్తువులను, విగ్రహాలను పరిశీలించారు.సుమారు 3 నుంచి 4 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పిల్లలమర్రి మర్రి చెట్టు ఆవరణలో సుందరీమణులు మొక్కలు నాటారు. వారికి ఈ భారీ వృక్షం ప్రాధాన్యత గురించి తెలియజేస్తూ పవర్? పాయింట్? ప్రజెంటేషన్? ఇచ్చారు. ఈ మర్రిచెట్టు సంరక్షణ తీరు, భావితరాలకు అందించేందుకు తీసుకుంటున్న చర్యలపై అధికారులు ముద్దుగుమ్మలకు వివరించారు.

**గద్వాల, నారాయణపేట చేనేత చీరల ప్రదర్శన**

తేనేటి విందు స్వీకరించి సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. పిల్లలమర్రి మహావృక్షాన్ని వీక్షించడంతో పాటు వెదురుతో తయారు చేసిన ఆకృతులు, వెదురు బుట్టలు, అలంకరణ ఆకృతులు, హస్తకళా నైపుణ్యం, మహిళా సంఘాల హస్తకళలు, నేతన్నల గొప్పతనాన్ని, మగ్గాలతో నేసిన చీరలను వివిధ రకాల వంటకాలను ప్రత్యేక స్టాళ్లలో ప్రదర్శించారు. వీటిని సుందరీమణులు ఆసక్తిగా వీక్షించారు. అందాల భామలకు గద్వాల, నారాయణపేట చేనేత చీరలను పరిచయం చేశారు.

**పిల్లలమర్రి అందాలు భామల ఫోన్లలో**

ప్రత్యేక అతిథులను ఆకట్టుకునేలా పిల్లలమర్రి ప్రాంతాన్ని ఆకట్టుకునేలా అధికారులు తీర్చిదిద్దారు. వాల్? పెయింటింగ్?, ల్యాండ్? స్కేపింగ్?, పచ్చదనం, మహావృక్షం వద్ద ఆకర్షణీయమైన పూలమొక్కలు, ఫొటో షుట్?కు అనుగుణంగా వ్యూ పాయింట్?లను ఉంచారు. ప్రపంచ సుందరీమణుల సందర్శన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పిల్లలమర్రి అందాలను అందాల భామలు వారి ఫోన్లలో బంధించుకున్నారు.